మంత్రిని సన్మానించిన చైర్మన్ గిరిధర్‌రెడ్డి

జహీరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త: రాష్ట్ర ఫిలిం డెవలప్‌మెంటన కార్పొరేషన్ చైర్మన్‌గా నియామకమైన జహీరాబాద్ ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి మంగళ వారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహాను మర్యాద పూర్వకంగా కలుసుకుని శలువాతో సత్క రించి పూల బొకేనే అందించారు. కార్పొ రేషన్ చైర్మన్‌గా నియమించడం ఆనందంగా ఉందని, అందుకు కృతజ్ఞతగా మంత్రికి కలుసుకుని సన్మానించినట్లు గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు.

ఏసీబీ వలలో పోలీస్ స్టేషన్ రైటర్

హవేలీఘనపూర్, మార్చి 19,ప్రభాతవార్త: మెదక్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో రైటర్ లంచం తీసు కుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ ఘటన మంగళవారం చోటు చేసుకుంది. మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ సురేందర్ రైటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మెదక్ మండలం అవుసులపల్లికి చెందిన కందుల రాములు ఇసుక ట్రాక్టర్ విడుదల విషయంలో రైటర్ సురేందర్ రూ.15 వేలు డిమాండ్ చేశాడు. డబ్బులు ఇస్తేనే ఇసుక ట్రాక్టర్ విడుదల చేస్తామని చెప్పడంతో రూ.15 వేలు రైటర్ సురేందర్‌తో ఒప్పందం కుదుర్చుకొని మొదటగా నాలుగువేలు ఇచ్చేందుకు అంగీకరించగా, డబ్బులు డిమాండ్ చేసిన కానిస్టేబుల్‌పై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాయగా, బాధితుడితో మాట్లాడిన అధికారులు మంగళవారం పక్కా ప్రణాళికతో వచ్చి డబ్బులు నాలువేల రుపాయల డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ప్రస్తుతం విచారణ కొనసాగుతుంది. వారం రోజుల క్రితం పది వేలు ఇచ్చిన బాధితుడు మరోసారి డబ్బులు డిమాండ్ చేయడం వల్లనే ఏసీబీని ఆశ్రయించినట్లు తెలిసింది. పూర్తి వివరాలను వెల్లడిస్తామని ఏసీబీ డీఎస్పీ తెలిపారు.

రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ మను చౌదరి

తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్

నంగునూర్, మార్చి 19, ప్రభాతవార్త : సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కి లినేని మనుచౌదరి మంగళవారం నంగునూర్ తహసీల్దార్ కార్యాల యాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ధరణి తహశీల్దార్ లాగిన్‌లో ఏం ఆప్షన్స్ ఇచ్చారని లాగిన్‌ను పరిశీలించారు. మండలంలో ఎన్ని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తహశీల్దార్ అనిల్‌కుమార్‌ను అడిగి తెలుసుకు న్నారు. అలాగే మండలంలో సాధారణంగా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తహశీల్దార్‌కు సూచించారు.

సజావుగా సాగుతున్న పది పరీక్షలు

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మున్సిపాలిటీ, మార్చి19 ప్రభాతవార్త: జిల్లా కేంద్రం మెదక్ పట్టణంలోని స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రంలోకి వెళ్లి పరీక్షలు కొనసాగుతున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ వస్తువులు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్

రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ రమేశ్

నర్సాపూర్, మార్చి 19, ప్రభాతవార్త: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేం ద్రాన్ని మంగళవారం మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ రమేశ్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా పరీక్షా తీరును ఆయన పరిశీలించి విధ్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం కార్యాలయంలో ని రికార్డులను ఆయన పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలు పక్డందిగా ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఆయన ఉపాధ్యాయులకు సూచిం చారు. అదేవిధంగా నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట రెవెన్యు సిబ్బంది .ఉపాధ్యాయులు తదితరులున్నారు.

చిన్నశంకరంపేట ఎంపిడివోగా ఖలిమొల్ల

చిన్నశంకరంపేట, మార్చి 19, ప్రభాతవార్త: చిన్నశంకరంపేట ఎంపీ డీవో ఖలిమొల్ల బాధ్యతలను స్వీకరించారు. కౌడిపల్లి మండలం నుండి బదలీపై ఇక్కడకు వచ్చానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై దృష్టి సారిస్తానని తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎంపీవో గిరిధర్‌రెడ్డి స్వచ్ఛంద పదవీరమణ తీసుకున్నారు.

గోటి తలంబ్రాల దీక్ష అద్భుతం : ఎమ్మెల్సీ యాదవరెడ్డి

గజ్వేల్ టౌన్, మార్చి 19 (ప్రభాతవార్త): శ్రీ రామకోటి భక్త సమాజం నిర్వహిస్తున్న గోటి తలంబ్రాల దీక్ష అద్భుతమని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి పేర్కొన్నారు. భద్రాచల దేవస్థానం నుండి వచ్చిన గోటి తలంబ్రాలు (వడ్ల)ను మంగళవారం భక్త సమాజం వ్యవస్థాపక అధ్య క్షుడు రామరాజు ఎమ్మెల్సీ యాదవరెడ్డికి అందజేయగా వాటిని గోటితో ఒలిచి తలంబ్రాలుగా చేసి రామభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ భద్రాచల శ్రీరాముని కళ్యాణానికి గోటి తలంబ్రాలు ఉపయోగించడం ఆనవాయితీ కాగా తెలంగాణ రాష్ట్రంలో మన గజ్వేల్‌లోని శ్రీ రామకోటి భక్త సమాజంకు ఈ అవకాశం దక్కడం చాలా గొప్ప విషయం అన్నారు. గోటి తలంబ్రాల దీక్షలో లక్ష మంది భక్తులను భాగస్వామ్యం చేస్తున్న రామరాజు ఆధ్యాత్మిక కృషి, పట్టుదలను కొనియాడారు.

గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన నిందితుల అరెస్ట్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి

గత నెల 25న బక్రీ చెప్యాల గ్రామంలో గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను మంగళవారం పోలీసులు ఆరెస్ట్ చేశారు.సిద్దిపేట రూరల్ మండలం బక్రీ చెప్యాల గ్రామంలో గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన ముగ్గురు వ్యక్తులను ఆరెస్ట్ చేసినట్లు త్రీటౌన్ సిఐ విద్యాసాగర్ తెలిపారు. మద్యం, జల్సాలకు అలవాటు పడిన నిందితులు మాండవ రాజు, జక్కుల రాజు, మూడుదుల రాజశేఖర్, అనే ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

నిందితులను చూపిస్తున్న పోలీసులు

అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి

సీపీ అనురాధ

మాట్లాడుతున్న సీపీ డా॥అనురాధ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: ఫ్రీ అండ్ ఫేర్‌గా ఎన్నికలు నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సీపీ అనురాధ పోలీసు అధికారులు, సిబ్బందికి సూచించారు. పార్ల మెంటు ఎన్నికల నేపథ్యంలో సీపీ కార్యాలయంలో మంగళవారం ఎన్నికల విధులు, విధానాలు, ఎన్ ఫోర్స్‌మెంట్ వర్క్,పటిష్టమైన బందోబస్తు, క్రిటికల్, నార్మల్ పోలింగ్‌కేంద్రాలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు.అధికారులు, సిబ్బంది ఎన్నికల నియమావళికి లోబడి పనిచేయాలన్నారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట మైన బందోబస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచిం చారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే క్రమ శిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో నమ్మకాన్ని, ధైర్యాన్ని కలిగించడంలో ముఖ్యపాత్ర పోషించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో ప్రజలు ఓటు హక్కు వినియో గించుకునేలా రెవెన్యూ అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రశాంతమైన వాతావర ణంలో పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు, సిబ్బంది సమన్వయం తో విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల ప్రచారం శాంతియుతంగా జరిగేటట్లు. హింసాత్మక సంఘట నలు జరగకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉంటుందన్నారు. గొడవలు సృష్టించే, ఓటర్లను మభ్యపెట్టే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఎన్నికల సందర్భంగా ఎవ రైనా నిబంధనలు ఉల్ల ంఘించిన డబ్బులు పంచినా ఓటర్లను మభ్యపెట్టిన ఎలాంటి చర్యలకు పాల్పడ్డా వెంటనే ఎలక్షన్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1950కు ఫోన్ చేయాలన్నారు. అనంతరం 2023 సంవత్స రంలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, అంకితభావంతో విధులు నిర్వహించిన పోలీసు అధి కారులకు, సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం సేవా పత కాలు ప్రకటించడంతో అమె చేతుల మీదుగా అందిం చారు. సమీక్ష సమావేశంలో పోలీసు అధికారులు మల్లారెడ్డి, రాంచంద్రరావు, సుభాష్‌చంద్రబోస్, మధు, పురుషోత్తంరెడ్డి, సతీష్, సుమన్‌కుమార్, రవీందర్, శ్రీనివాస్, కిరణ్, గురుస్వామి పాల్గొన్నారు.

తహసీల్‌లో లంచగొండీలపై ఎమ్మెల్యే ఆగ్రహం

మండల సభలో రెవెన్యూ అధికారులపై ఎమ్మెల్యే మండిపాటు

సిర్గాపూర్, మార్చి 19, ప్రభాతవార్త: రెవెన్యూ కార్యాలయంలో ఏ పని చేసుకోవాలన్నా లంచం డిమాండ్ చేస్తున్న అధికారులు వెంటనే తమ తీరును మార్చుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఎంపిపి అధ్యక్షులు అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. ధరణి ప్రక్షాళన పేరుతో, బర్త్ సర్టిఫికెట్ల కొరకు ఏ పని మీద రెవిన్యూ కార్యాలయానికి వచ్చిన లంచం లేనిదే పని చేయడం లేదని మండల ప్రజలు తన వద్ద ప్రస్వావిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. త్వరలోనే జిల్లా కలెక్టర్‌తో బండారం బయటపెడతామని హెచ్చరించారు. వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా విద్యుత్‌ను సరపరా అయ్యేలా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అంగన్‌వాడి కేంద్రాలకు విద్యార్థులు హాజరు శాతం తక్కువ కాకుండా చూడాలని, చిన్నారులకు, గర్భిణీలకు పోషక ఆహారాలు, అవగాహన లోపం రాకుండా చూడాలన్నారు. కేంద్రానికి సరఫరా అయిన ఆహారం అందరికి అందేలా చూడాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో లాగా రోడ్డు వేయకుండానే బిల్లులు లేపుకోవడం ఇక చెల్లదని హెచ్చరించారు. యువతకు బిజినెస్‌లో సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్స్‌లపై అవగాహన కల్పించాలన్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రూరల్

మండల సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

ఇండస్ట్రీ పాలసీ తీసుకురావాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయినట్లు, మహిళలు, యువతకు పాలసీతో ప్రయోజనం కల్గుతుందన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న తాడూరి రవీందర్

ఉపాధి కూలీలకు వారం వారం కూలి డబ్బులు చెల్లించాలి

వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు తాడూరి రవీందర్

కొమురవెల్లి, మార్చి 19, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో ఉపాధి కూలీల పని ప్రారంభమై 9 వారాలు గడిచిన ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాడూరి రవీందర్ అన్నారు. మంగళవారం ఆయన ఉపాధి కూలీలను కలిసి మాట్లాడారు. ఉపాధి కూలీలకు నీరు, మెడికల్ కిట్టు, ఎండలకు ఇబ్బంది కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ఉపాధి కూలీలకు కనీస కూలీ రూ.600 చెల్లించాలన్నారు. ఉపాధి కూలీలకు వార వారం కూలీ డబ్బులు చెల్లించాలన్నారు. కూలీలకు కూలీ డబ్బులు చెల్లించడంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన మండల ఉపాధి కూలీలతో కలిసి ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో తేలు ఇస్తారి, సాయిలు, నరసవ్వ, కనకయ్య, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి

ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

నర్సాపూర్, మార్చి 19, ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంటరీ స్థానంలో జరగనున్న ఎన్నికలకు నర్సాపూర్‌లోని బివిఆర్‌ఐటి కళాశాలలో 5 సెగ్మెంట్‌లు, గిరిజన గురుకుల కళాశాలలో 2 సెగ్మెంట్‌లు కౌంటింగ్ స్ట్రాంగ్ రూమ్‌లను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ప్రిసైడింగ్, రూట్‌ఆఫీసర్‌లను ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా కొల్చారంమండలం రాంపూర్‌లో, నర్సాపూర్ పట్టణ సమీపంలోని మల్లన్న ఆలయంవద్ద, హత్నూర మండలంలోని మల్కాపూర్ వద్ద పోలీసు చెక్‌పోస్టులను ఏర్పాటుచేశామని తెలిపారు. మెదక్ పార్లమెంట్ ఎన్నిక ల్లో మొత్తం 2,26,154 మంది ఓటర్లులుండగా ఇందులో పురుషులు 1 లక్షా 9,806 ఉన్నారు. కాగా మహిళలు 1,16,342 ఉన్నారని అలాగే ట్రాన్స్ జెండరన్‌లు 6 మంది ఉన్నారని తెలిపారు. ఇందుకుగాను 307 పోలింగ్ కేంద్రా లను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నియామళి ప్రకారం ఎవరైనా 50 వేలకు మించి డబ్బులు తీసుకెళ్లకూడదని చెప్పారు. డబ్బులు ఎక్కడి నుండి తెచ్చారో పూర్తి వివరాలు తెలియజేయవల్సి ఉంటుందన్నారు. కాగా ఈ ఎన్నికల్లో కొత్తగా ఓటర్లు నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం వీలు కల్పిందని,18 సంవత్సరాలు నిండినవారు ఓటును నమోదు చేసుకోవాలన్నారు.అంతేగాక ఏ పార్లీల వారైన సభలు, సమావేశాలు,ర్యాలీలు, భహిరంగ సభలు నిర్వహించడానికి అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన సూచించారు.పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతి గ్రామపంచాతీల్లో సెక్రటరీ అధ్వర్యంలో గ్రామంలో గోడ మీద రాతలు తదితర వంటి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈమేరకు ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాళిని పాటించి ప్రశాంతంగా ఎన్నికలు జరుగడానికి ప్రజలు సహకరించాలని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి సూచించారు.

బిఆర్ఎస్ గేట్లు కాదు...ఇచ్చిన హామీ గేట్లు తెరవండి

ఎమ్మెల్యే కొనంటి మాణిక్‌రావు

జహీరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీ గేట్లు ఎత్తడం మానుకుని ఎన్నికల సందర్భంగా చేసిన హామీల గేట్లు తెరవాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం ఎమ్మెల్యే కొనంటి మాణిక్‌రావు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలను అందించి ఆదుకుంటామన్న హామని అమలు చేయాలన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి 15వేల రూపాయల చొప్పున ఇస్తామని చెప్పిన ఆ గేటును ముదు ఎత్తాలని సూచించారు. కౌలు రైతులకు 12వేల రూపాయల ఇస్తామన్న హామిని గేటును ఎత్తాలన్నారు. అర్హుల్లైన ప్రతి ఒక్కరికి నెలకు 4వేల పెన్షన్‌ను ఇస్మామన్నారు ఆ గేటు ఎత్తాలని హితువు పలికారు. వరికి 5వందల రూపాయల బోనస్ మాటలు బోగస్ కాకుండా ఆ గేటను ఎత్తి రైతులకు బోనస్ అందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులకు ఏక కాలంలో 2 లక్షల రూపాయల పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పారు, తొలుత ఆ హామి గేటను ఎత్తి రైతులను ఆదుకోవాలన్నారు. ఉద్యోగులకు డీఏ లేదు, నిరుద్యోగ భృతి లేదు, ముందు ఆ రెండు గేట్లు ఎత్తాలన్నారు. బిఆర్ఎస్ పాలనతో పచ్చని పొలాలు ఉంటే కాంగ్రెస్ పాలనలో పంటలకు మంటలు అంటుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

చేశారు. ప్రతి పక్షంలో ఉన్ననాడు ఎవరైనా రాజీనామా చేయకుండా పార్టీ మారితే రాళ్లలో కొట్టి చంపండి అని నోరు జారిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రి హోదాలో అది ఎందుకు అమలు చేయడం లేదని, ఎవరిని రాళ్లతో కొట్టాలని ప్రశ్నించారు.

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఎకరానికి 10వేల రూపాయలు అందించి ఆదుకోవాలని సూచించారు. గత రెండు మూడు రోజులుగా ఈదురు గాలులతో భారీగా వర్షం కురిసి పంటలు నష్టపోయినా ప్రభుత్వం వారి వైపు కన్నెత్తి చూడకుండా, కనీసం పంట నష్టం వివరాలు సేకరించేందుకు ముందుకు రాకపోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. రైతులకు వెంటనే ఆదుకోవాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు డిమాండ్ చేశారు.

మీడియా చానల్‌లో తప్పుడు కథనాలు...

ఓ మీడియా చానల్ తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తప్పుడు ప్రచారాన్ని ప్రసారం చేయడం సరికాదని ఎమ్మెల్యే మాణిక్‌రావు ఖండించారు. పాత్రికేయులు ఎన్ని మార్లు తప్పుడు కథనాలు రాసినా తాను బిఆర్ఎస్‌ను వదిలేది లేదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమంపై దృష్టిని సారించాలని, ఎన్నికల సందర్భంగా చేసిన హామీలను అమలు చేయాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు హితువు పలికారు.

సిద్దిపేట పట్టణంలోలో వర్షాని నేలకొరిగిన చెట్లు

జిల్లాలో వడగండ్ల వాన...

ధ్వంసమైన పంటలు.. కూలిన చెట్లు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి

సిద్దిపేట జిల్లాలోని పలు మండలాల్లో కురుసిన వడగండ్ల వర్షానికి పలుచోట్ల పంటలు ధ్వంసమయ్యాయి. మంగళవారం సాయంత్రం రాళ్ల తో కూడిన వడగండ్ల వాన కురవడంతో మామిడి పంటలు, మొక్కజొన్న, మిర్చి పంటలు దెబ్బతిన్నాయి. మరికొన్ని ప్రాంతాలలో చెట్లు, విద్యుత్ స్థంబాలు నేలకొరిగాయి. విద్యుత్ స్థంబాలు కూలిపోవడంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది.

తక్షణే సహాయక చర్యలు చేపట్టండి..

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు

మంగళవారం సాయంత్రం రాళ్లతో కూడిన వడగండ్ల వర్షం కురవడం తో కూలిపోయిన ఇండ్లు నష్టపోయిన పంటలను పరిశీలించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రజాప్రతినిధులకు, పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. రాళ్ళతో కూడిన వడగండ్ల వర్షం కురిసిన విషయం తెలుసుకున్న హరీష్‌రావు నియోజకవర్గంలోని ప్రజాప్రతి నిధుల, పార్టీశ్రేణులతో టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఇండ్లు కూలిపో యిన బాధితులకు తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని సూచించారు. నష్ట పోయిన పంటల వివరాలను సేకరించాలని సంబంధిత వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులకు సూచిస్తానన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉన్నచోట తిరిగి పునరుద్ధరణకు చర్యలు చేపట్టేలా విద్యుత్ అధికారులకు మాట్లాతానని తెలిపారు.

గాలి వాన బీభత్సం

చెన్నాయిపల్లిలో ఒకవైపుకు వంగిన విద్యుత్ స్తంభం

చిన్నశంకరంపేట, మార్చి 19,ప్రభాతవార్త: మండలంలో పలు గ్రామా ల్లో సోమవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడం తో కొన్ని గ్రామాలలో వడగల్ల వాన కురువగా అంబాజీపేటలో మామిడి తోటలోని మొక్కలు నేలవాలాయి. చెన్నాయిపల్లిలోని పంట పొలాల వద్ద విద్యుత్తు స్తంభం, వెంకట్‌రావుపల్లి వద్ద మొక్కజోన్న నేల వాలింది.

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

ములుగు, మార్చి 19 (ప్రభాతవార్త): అనారోగ్యంతో బాధపడుతూ ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ములుగు మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... నాగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కుంట్ల శైలేందర్‌రెడ్డి(34) వ్యవసాయం చేసు కుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆరోగ్యం బాగాలేకపోవడంతో పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందగా నయం కాలేదు. దీంతో మనస్థాపానికి గురై సోమవారం రాత్రి 7.30 గంటలకు ఇంటి నుండి పొలం వద్దకు వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా అక్కడికి చేరుకొని మృత దేహాన్ని పరిశీలించారు. మృతుడికి తల్లి, తండ్రి, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ శంకర్ తెలిపారు.

ఎలక్ట్రికల్ బైక్‌లో మంటలు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి

సిద్దిపేట పట్టణంలోని ఆధునిక బస్టాండ్ వద్ద పార్క్ చేసిన బైక్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగిన ఘటన మంగళవారం రోజున చోటుచేసుకుంది. పట్టణానికి చెందిన నరేందర్ అనే వ్యక్తి పని నిమిత్తం బస్టాండ్ వద్దకు తన ఎలక్ట్రికల్ బైక్‌పై వచ్చి బైక్‌ని పార్క్ చేయగా అందులో ఒక్కసారిగ మంటలు చెలరేగడంతో అక్కడే విధులలో ఉన్న ట్రాఫిక్ ఏఎస్ఐ ఉమేష్, కానిస్టేబుల్లు సత్తయ్య, మహేష్, శ్రీనివాస్, అఖిల్, హోంగార్డ్ షాకీర్‌లు వెంటనే స్పందించి దగ్గరలో ఉన్న వాటర్‌లో మంటలను ఆర్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో ఎలక్ట్రికల్ బైకుల పట్ల అప్రమత్రంగా ఉండాలని సూచించారు.

ఇసుక లారీ పట్టివేత

వర్గల్, మార్చి 19 (ప్రభాతవార్త): ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను హైదరాబాద్‌కు తరలిస్తున్న టిఎస్08 యుఎల్ 3589 నెంబర్‌గల లారీని మంగళవారం ఉదయం సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు, గౌరారం పోలీసులు గౌరారం గ్రామ శివారులో పట్టుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసినా, పేకాట ఆడినా, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్ర యించినా, కలిగి ఉన్నా, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ అధికారులకు 8712667445, 8712667446, 8712667447 నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చేవారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

పట్టుకున్న ఇసుక లారీని చూపుతున్న పోలీసులు

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో
23. 24 డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

బేగంపేట మార్చి 19,ప్రభాతవార్త: బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ స్టడీ సెంటర్ లో మహిళా విధ్యార్థినులకు డిగ్రీ అడ్మిషన్లు ప్రక్రియ కొనసాగుతుందని స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ డా.మారోజు రమాచారి వెల్లడించారు.వివిధ డిగ్రీ కోర్సుల అడ్మిషన్లకు ఇంటర్మీడియట్ పూర్తయిన లేక ఓపెన్ ఇంటర్ లేదా పాలిటెక్నిక్ మూడు సంవత్సరాల కోర్సు పూర్తయిన, ఐటిఐ కోర్సు పూర్తి చేసిన వారు దరఖాస్తులు ఇచ్చేందుకు అర్హులన్నారు.దూరవిద్య(డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా చదువుకోవాలనుకునే వారికోసం డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్లకు ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు.2023,2024అండర్ గ్రాడ్యుయేట్ ప్రవేశాలకు కావాల్సిన అర్హతలు, దరఖాస్తు వివరాలు ముఖ్యమైన తేదీలను వెల్లడించింది. డిగ్రీలో బీఏ,బీకాం, బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశాలకు మార్చి 31వ తేదీ చివరి తేదీ అని మారోజు రమాచారి తెలియజేసారు.

కోదండ రామాలయం దేవాలయ కమిటీ నూతన పాలకవర్గం ఎన్నిక


ఎమ్మెల్యే వివేకానందను కలిసిన సభ్యులు

పేట్‌బషీరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 132 జీడిమెట్ల డివిజన్ ప్రసూన్న నగర్ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గం సభ్యులు, శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయం దేవాలయ నూతన పాలకవర్గం సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే కెపి వివేకానందను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రసూన్న నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ గత పదేళ్ళ కాలంలో కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను అన్నింటిని పరిష్కరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసూన్న నగర్ నూతన సంక్షేమ సంఘం అధ్యక్షులు రాంచందర్, ప్రధాన కార్యదర్శి సిద్దులుగౌడ్, కోశాధికారి జి.రమేష్, సభ్యులు ఆర్.సుబ్బారావు, కె.నాగేంద్రబాబు, శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయం దేవాలయ నూతన పాలక వర్గం అధ్యక్షులు జి.సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి నాగచంద్రారెడ్డి, కోశాధికారి మద్దిలేటి, సభ్యులు సికె ఆశ, యు.సుజాత, శైలజ, జె.నాగేశ్వరరావు, కాలనీ వాసులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పిల్లల పెంపకంలో లింగ వివక్ష చూపొద్దు

సెంట్రల్ ఉమెన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ చందన

సమావేశంలో ప్రసంగిస్తున్న ఎస్ఐ చందన

ముషీరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త: తల్లి తండ్రులు పిల్లల పెంపకంలో లింగవివక్ష చూపకూడదని, ఆడపిల్ల అయినా మగ పిల్లవాడయినా ఒక్కటిగానే పెంచాలని సెంట్రల్ ఉమెన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ చందన సూచించారు. మంగళవారం దోమలగూడలోని బండానగర్ కమ్యూనిటీహాల్ నందు అప్సా స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో, ఒక్క రూపాయి ఛాలెంజ్ ఫౌండేషన్ సహకారంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న మహిళలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్మయి షీలా, జర్నలిస్ట్ పి.నాగవాణి, అప్సా సీనియర్ కోఆర్డినేటర్ బొట్టు రమేష్, ప్రతినిధులు శ్రావణి, లావణ్య, అగస్వాడి టీచర్లు పుష్ప, నర్సమ్మ, సరస్వతి, బీజేపీ సీనియర్ నాయకులు కుమార్‌గౌడ్, బస్తీ మహిళలు పాల్గొన్నారు.

బ్యాలెట్ పత్రాల ద్వారానే ఎన్నికలు నిర్వహించాలి

డిబిపి అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ డిమాండ్

సమావేశంలో మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

సైఫాబాద్, మార్చి 19 ప్రభాతవార్త: ఈవిఎం టాంపరింగ్‌ల ద్వారా పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించడానికి కేంద్ర ఎన్నికల కమిషన్‌తో బిజెపి ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం కుమ్మక్కైయిందని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రాజ్యాంగ బద్ధ స్వతంత్ర హౌదా కలిగిన సంస్థలను కలుషితం చేశాయని, ఇందులో భాగంగా (కేంద్ర ఎన్నికల కమిషన్) ఇసిఐని తమ గప్పిట్లో పెట్టుకుందని ఆరోపించారు. త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో 400 ఎంసి సీట్లు వస్తున్నాయని, అంబేద్కర్ రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని ఆ పార్టీ ఎంపి హెగ్డే ద్వారా బిజెపి ప్రకటనలు చేప్పిస్తున్నదని ఆయన తెలిపారు. మంగళవారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వడ్లమూరి మాట్లాడుతూ ఇవిఎం టాంపరింగ్‌లకు సహకరించమని కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ మీద వత్తిడీ తీసుకురావడం వల్లనే ఆయన పదవికి రాజీనామా చేశారని ఆరోపించారు. . బ్యాలెట్ పత్రాల ద్వారానే ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు షేక్ భాషా , బీరం సతీష్‌కుమార్, ఇటీకాల గణేష్, శంబురెడ్డి పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్

కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్ తదితరులు

చిక్కడపల్లి, మార్చి 19 ప్రభాత వార్త: కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించేందుకు 'లభర్తి సంపర్క్ అభియాన్' కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని రాజ్యసభ సభ్యుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలో బిజెపి సీనియర్ నేత నైషదం సత్యనారాయణమూర్తితో కలిసి జరిగిన కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సంధ్భంగా ఫసల్ బీమా యోజన కింద లబ్దిదారులకు అండగా కేంద్రం నిలిచిందన్నారు. కేంద్రం ద్వారా లబ్దిపొందుతున్న వారికి ప్రధానమంత్రి మోదీ పిలుపులో భాగంగా డివిజన్‌కు చెందిన పుట్టలక్ష్మయ్య, గొల్లపల్లి పద్మావతి గౌడ్, జహంగీర్‌బీ, సుధాగణి లక్ష్మి,కె.శ్రీరేణుక, జ్యోతి, మహిప్రియ వంటి ఔత్సాహిక మహిళలను కలిసి వారివారి వృత్తులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు నైషదం సత్యనారాయణమూర్తి, కార్పొరేటర్ చారి, నేతలు నవీన్‌మూదిరాజ్, డివిజన్ అధ్యక్షుడు అరుణ్, ఉపేందర్ దితరులు పాల్గొన్నారు.

నిరాధారణ ఆరోపణలు సరికాదు

బిఆర్ఎస్ నేత ఆంజనేయులు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేత ఆంజనేయులు

దుండిగల్, మార్చి 19 ప్రభాతవార్త: డబ్బులు డిమాండ్ చేశారంటూ తనపై వచ్చిన ఆరోపణలను బిఆర్ఎస్ సీనియర్ నేత ఎంబరి ఆంజనేయులు కొట్టిపారేశారు. ఈమేరకు మంగళవారం ఆయన జిఎల్‌సి క్రైబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ విజయలక్ష్మీ అనే బిల్డర్‌కు మేము 15ఎకరాల స్థలం ఇప్పించడం జరిగింది. ఇండిపెండెంట్ ఇళ్ళ నిర్మాణాలు చేపడితే అన్ని విధాలుగా సహకరించాము. రియల్ సంస్థలు రావడం ద్వారా మాఊరి అభివృద్ధి త్వరితంగా జరుగుతుందని వారికి సహకరిస్తూ ప్రోత్సహించాము. నాలుగు రోజుల క్రితం జిఎల్‌సి క్రైబ్స్‌లో పార్కు విషయంలో గుర్తు తెలియని వ్యక్తులు గొడవ చేస్తున్నారని స్థానికుల సమాచారంతో ఇక్కడికి చేరుకున్నాము. వచ్చిన వారు మహిళలపై దుర్భషలాడుతుంటే సరికాదని చెప్పి మీ వద్ద ఏమైనా పత్రాలు ఉంటే న్యాయం పరంగా వెళ్ళాలే తప్పా గొడవ చేయకూడదని సర్ది చెప్పాము. ఈవిషయంలో నేను డబ్బులు డిమాండ్ చేస్తున్నానని, కాలనీవాసులను రెచ్చగొడుతున్నానని అని విజయలక్ష్మీ పేర్కొనడం పూర్తిగా అవాస్తవం. ఇళ్ళ నిర్మాణం జరిగిన ప్రాంతాన్ని సర్వే చేసి వారు కొనుగోలు చేసిన 15 ఎకరాలకు పైగా స్థలం ఉంటే అట్టి స్థలంలో పార్కు, ఆలయం నిర్మించాలని కోరారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 19 ప్రభాతవార్త : నిబంధనలకు విరుద్ధంగా కిరాణాషాపులో మద్యం విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను మైలార్‌దైవ్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ముగ్గురు వ్యక్తల నుంచి 21 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. శివరాంపల్లి ప్రాంతానికి చెందిన ఓ దుకాణంలో నిబంధనలకు విరుద్ధంగా పలు రకాల మద్యం బాటిళ్లు విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు కిరాణా షాపుపై దాడి జరిపి 21 లీటర్ల మద్యంను స్వాధీనం చేసుకున్నారు.

బాధితురాలికి నగలను అప్పగిస్తున్న పోలీసులు

బంగారు నగల్ని రెండు గంటల్లో ఛేదించిన పోలీసులు

కొంపల్లి, మార్చి 19, ప్రభాతవార్త: బాచుపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం ఉదయం 5 గంటల ప్రాంతంలో ఒక మహిళ ప్రయాణికురాలు తిరుమల కవిత ఖమ్మంలోని ఆర్టీసి బస్సు ఎక్కి ప్రగతినగర్, బాచుపల్లిలోని విజేత సూపర్ మార్కెట్ బస్‌స్టాప్ వద్ద బసు దిగి తన కూతురు ఇంటికి వెళ్ళే సమయంలో మార్గం మద్యలో తన వద్ద ఉన్న 4 తులాల బంగారు ఆభరణాలు కలిగిన బ్యాగును పోగొట్టుకుంది. ఈ విషయాన్ని బాచుపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేయగా, పోలీసుల విచారణ జరిపి రెండు గంటల వ్యవధిలో ఆమెకు పోగొట్టుకున్న 4 తులాల బంగారు ఆభరణాలు కలిగిన బ్యాగును స్వాధీనం చేసుకుని తిరిగి బాధితురాలికి అందజేయడం జరిగింది. బాచుపల్లి పోలీసులు చేసిన మంచి పనికి కూకట్‌పల్లి ఏసీపీ, బాలానగర్ డీసీపీలు ఈ కేసును ఛేదించిన సిబ్బందిని అభినందించారు.

విద్యార్థుల అవగాహన కోసం ఫుడ్ ఫెస్టివల్ అవసరం

ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న భాస్కరరావు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 19, ప్రభాతవార్త : విద్యార్థుల అవగాహన కోసం ఫుడ్ ఫెస్టివల్‌ను కాశాలలో ఏర్పాటు చేయడం అవసరమని సిద్ధార్థ మహిళా డిగ్రీ కళాశాల చైర్మన్ గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు పేర్కొన్నారు. మంగళవారం కూకట్‌పల్లిలోని సిద్ధార్థ ఉమెన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆహార వితరణ సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని కళాశాల చైర్మన్ గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని దీనివల్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మధుసూదన్‌రావు, అరవింద్‌రావు, ప్రిన్సిపల్ పద్మప్రియ, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య మిత్రులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రసంగిస్తున్న రాష్ట్ర ఆరోగ్యమిత్రల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గిరి యాదయ్య

చిక్కడపల్లి,మార్చి 19ప్రభాతవార్త: తెలంగాణరాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యమిత్రలకు ఉద్యోగభద్రత ఉంటుందని ఆశిస్తున్నామని రాష్ట్ర ఆరోగ్యమిత్రల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గిరి యాదయ్య, ఎం.కుమార్ పేర్కొన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2007 నుంచి గత 16 సంవత్సరాలుగా ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ ఆరోగ్యమిత్రలుగా విధులు నిర్వహిస్తున్న తమను గుర్తించి, క్యాడర్ ఫైల్‌ను ప్రభుత్వానికి రాజీవ్‌ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ ముఖ్యకార్యనిర్వహణాధికారి విశాలక్షి పంపించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లభించిన వెంటనే ఆరోగ్యమిత్ర కుటుంబాలన్నీ ప్రభుత్వానికి అండగా ఉంటాయని, ఉద్యోగభద్రత, టిఎ,డిఎ సౌకర్యం కల్పించి ఆదుకోవాలని కోరారు.

రైల్వేలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి మర్రి రాఘవయ్య

కంటోనె న్మెంట్,మార్చి 19 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఎన్.ఎఫ్.ఐ.ఆర్.జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్రి రాఘవయ్య పిలుపునిచ్చారు. దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఆధ్వర్యంలో మంగళవారం సికింద్రాబాద్ రైల్ నిలయం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భారత రైల్వే ఉద్యోగుల న్యాయమైన కోర్కెల సాధనకు దక్షిణ మధ్య రైల్వే చేపట్టనున్న నిరవధిక సమ్మెకు సంబంధించిన అధికారులకు ఇచ్చిన నోటీసులను వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. నూతన పెన్షన్ విధానం రద్దు చేయాలనే డిమాండ్‌పై కేంద్రం నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో మంగళవారం మేనేజ్‌మెంట్‌లకు సమ్మె నోటీసులు అందించాలనుకున్నామన్నారు. 2023 నవంబర్‌లో సమేమ బ్యాలెట్ కూడా నిర్వహించినట్లు తెలిపారు. 2024 మే 1 నుంచి రైల్వేలో నిరవధిక సమ్మె చేపట్టేందుకు నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. రైల్వే కార్మికుల కృషితో 17శాతం ఆదాయం కేంద్రానికి పెరిగిందనా న్నారు. కానీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు మాత్రం పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ అధ్యక్షులు ప్రభాకర్ ఆంధ్రూ, సంఘ్ నేతలు ఎం.భరణి భానుప్రసాద్, రాజ్‌గోపాల్, షేక్ రావుఫ్, ఎం.రుద్రాండ్డి, పి.ఎస్.నారాయణ, సత్య వాణి, ప్రభురాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధి కోసం మోడీ కృషి : ఈటెల రాజేందర్

మారేడ్‌పల్లి నెహ్రూనగర్ పార్కులో సీనియర్ సిటిజన్లతో సమావేశమైన బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్, కార్పోరేటర్ కొంతం దీపిక, శ్రీగణేష్

కంటోన్మెంట్, మార్చి 19 ప్రభాతవార్త: దేశ పురోభివృద్ధి కోసం, సంక్షేమ పాలన కోసం ప్రధాని మోదీ ఎంతో కృషి చేస్తున్నారని, 3వ సారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చేందుకు ప్రజలు బిజెపీని గెలిపించాలని మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ తెలిపారు. మంగళవారం కంటోన్మెంట్ నియోజకవర్గం వెస్ట్ మారేడ్‌పల్లిలోని నెహ్రూ నగర్ పార్కులో మార్నింగ్ వాకర్స్‌తో కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్ ఇచ్చి ప్రజల ప్రాణాలు కాపాడిన ఘనత మోదీకే దక్కిందన్నారు. కేంద్ర ప్రభుత్వమైనా, రాష్ట్ర ప్రభుత్వమైనా ఎవరి సొంత ఆస్థులు కాదన్నారు. రాజ్యాంగ బద్ధం ప్రజలు వారికి అధికారం ఇచ్చారన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను ప్రధాని మోదీ సేవకునిగా మాత్రమే పని చేస్తున్నారన్నారు. ఆకలితో ఉన్న వాడితో గొడవ పడకుండా వారిని హక్కున చేర్చుకొని వారికి కష్ట నష్టాలను తీర్చాల్సిన బాధ్యత మనం దరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, కంటోన్మెంట్ బిజెపి ఇన్‌ఛార్జి ఎన్.శ్రీగణేష్, బిజెపి నాయకులు పిట్ల నాగేశ్ ముదిరాజ్, బిజెపి నాయకులు,కార్యకర్తలు, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

బిసి కులాలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి

చైర్మన్‌తోపాటు అన్నింటికి డైరెక్టర్లను నియమించాలి

రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ, అనంతయ్య, కోటేశ్వరి తదితరులు

హైదరాబాద్, మార్చి 19,ప్రభాతవార్త: రాష్ట్రంలో 139 బిసికులాలు ఉంటే కేవలం 8 మాత్రమే కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని అన్నింటికి కాకపోయినా 56 వృత్తికులాలకైనా కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని బిసిసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ఈమేరకు మంగళవారం విద్యానగర్‌లో బిసికుల ఐక్యవేదిక అధ్యక్షులు అనంతయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి కృష్ణయ్య ముఖ్యతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే ఆకులాలల్లో నాయత్వం పెరిగి ఆకులానికి గుర్తింపు ఇచ్చినట్లవుతుందన్నారు. అలాగే ఆకులానికి సమాజంలో గౌరవం పెరుగుతుందన్నారు. పక్కరాష్ట్రం ఏపీలో 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ప్రతికార్పొరేషన్‌కు ఒకచైర్మన్ 11మంది డైరెక్టర్లను నియమించారన్నారు.

బిసి విద్యార్థి సంఘం మహిళా అధ్యక్షురాలుగా కోటేశ్వరి నియామకం.. తెలంగాణ బిసి విద్యార్థిసంఘం మహిళా విభాగం అధ్యక్షురాలిగా కోటేశ్వరి ఆర్.కృష్ణయ్య నియమించారు. ఈసందర్భంగా ఆమెకు నియమక పత్రం అందజేసి విద్యార్థుల సమస్యలపై పోరాటం చేయాలని పలుసూచనలు చేశారు. ఈకార్యక్రమంలో బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీల వెంకటేష్, రాజేందర్, వంశీకృష్ణ, శ్రీనివాస్‌యాదవ్, కృష్ణగౌడ్, నర్సింహ్మగౌడ్, విజయ్‌కుమార్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఫిషరీస్ కార్పొరేషన్ ముదిరాజ్‌లకు ఇవ్వకపోవడం అన్యాయం

తెలంగాణ ముదిరాజ్ మహాసంఘం రాష్ట్ర కన్వీనర్ గుండ్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్

సమావేశంలో మాట్లాడున్న గుండ్లపల్లి శ్రీనుముదిరాజ్, అల్లుడు జగన్, గొడుగు శ్రీనివాస్

హైదరాబాద్, మార్చి 19,ప్రభాతవార్త:ఫిషరీస్ కోఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ముదిరాజ్‌లకు కాకుండా ఇతర సామాజిక వర్గానికి ఇవ్వడం సరికాదని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ముదిరాజ్ మహాసంఘం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గుండ్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావవేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 85లక్షలకుపైగా జనాభా కలిగిన ముదిరాజ్‌లకు న్యాయం చేస్తామని చెప్పి ఇతరకులానికి కేటాయించి తమకు అన్యాయం చేశారన్నారు. రాష్ట్రంలో నాలుగువేల కుపైగా సహకార సంఘాలు ఉంటే అందులో మూడువేలకు పైగా ముదిరాజ్‌లు ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు. అలాగే 2003 ఫిబ్రవరి 19న నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం ముదిరాజ్‌లను బిసిడినుంచి బిసిఏలోకి మార్చాల న్నారు. ఈసమావేశంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసంఘం రాష్ట్ర కోకన్వీనర్ అల్లుడు జగన్ ముదిరాజ్, సమన్వయకర్త బొక్క శ్రీనివాస్ ముదిరాజ్, రంజిత్ పాల్గొన్నారు.

కెసిఆర్ భేషరతుగా ప్రజలకు క్షమాపణ చెప్పాలి

టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా

ముషీరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త: కాంగ్రెస్ వాగ్ధానాలకు ప్రజలు ఆశపడి, తనను ఓడించారు అంటూ కేసీఆర్ వ్యాఖ్యలు చేయటం సరికాదని, తక్షణమే ప్రజలకు క్షమాపణ చెప్పాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. మంగళవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా తెలంగాణ ప్రజలు తనకు పది సంవత్సరాలు అవకాశం ఇచ్చినందుకు కనీసం కృతజ్ఞతలు చెప్పకుండా నిర్లక్ష్యంగా గద్దె దిగిపోయిన కేసీఆర్‌ను ప్రజలు ఓడించింది ఆయనకు, ఆయన కుటుంబానికి ఉన్న అహంకార ధోరణితో ప్రజలు విసిగిపోయి ఓడించారు తప్ప కాంగ్రెస్ చేసిన వాగ్ధానాలకు ఆశపడి కాదని అన్నారు. 1200 మంది ఆత్మ బలిదానాలతో సాధించిన తెలంగాణను నేనే సాధించా అంటూ గొప్పలు చెప్పుకోవటం విచారకరమని, ప్రజాస్వామ్యంలో ప్రజలను విమర్శించటం అంటే ఆకాశం మీద ఉమ్మి వేయటమే అన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ తన వ్యాఖ్యలను మానుకుని, పది సంవత్సరాలు అవకాశం ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియచేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, యాదగిరిరావు, ఎస్.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న వట్టినాగులపల్లి కాంగ్రెస్ నాయకులు బుడాల అరుణ్ కుమార్ ముదిరాజ్, కొండె సాయి యాదవ్, మంగళారం శ్రీకాంత్ యాదవ్, మాచర్ల కిషోర్

తెలంగాణ ప్రభుత్వ ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా నియమితులైన జితేందర్‌రెడ్డికి అభినందనలు తెలియజేస్తున్న నలంద విద్యాసంస్థల చైర్మన్ మంతెన శ్రీనివాసరాజు, విద్యావేత్తలు

మల్లు స్వరాజ్యం పోరాటం నేటి మహిళలకు స్ఫూర్తిదాయకం కావాలి

సైఫాబాద్, మార్చి 19 ప్రభాతవార్త: పేద, అణగారిని వర్గాల అభ్యున్నతి కోసం జల్, జంగల్, జమీన్ అనే నినాదంతో నిజాం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రముఖ స్వాతంత్ర్య సమర పోరాట యోధురాలు, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం చేసిన పోరాటం మరువలేనిదని లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు కొనియాడారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో మల్లు స్వరాజ్యం వర్ధంతి సభలో ఆయన ప్రసంగించారు. ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరం మహిళలకు ఆదర్శం కావాలని, నీతి, నిజాయితీలకు, మహిళల హక్కుల సాధన కోసం ఉద్యమించాలని, చట్ట సభలలో మహిళ బిల్లు తక్షణమే అమలు కోసం ఉద్యమించాలని ఆయన సూచించారు.

తెలంగాణ యువత, ఉద్యోగార్థుల
పక్షాన నిలిచి అండగా ఉంటా

తెలంగాణ గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌గా నియమితులైన రియాజ్

చిక్కడపల్లి, మార్చి 19 ప్రభాతవార్త: తెలంగాణ యువత, ఉద్యోగార్థుల పక్షాన నిలిచి వారికి అండగా ఉంటానని తెలంగాణ గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌గా నియమితులైన మహ్మద్ రియాజ్ అన్నారు. మంగళవారం అశోక్‌నగర్‌లో విష్ణు ఐఏఎస్ అకాడమి అధినేత విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో తెలంగాణ గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌గా రియాజ్ నియమితులైన సందర్భంగా ఘ నంగా సత్కరించి అభినందించే కార్యక్రమం జరి గింది. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ మాట్లాడుతూ యువత, ఉద్యోగారులకు అండగా ఉంటూ, వారి పక్షాన గొంతెత్తి ఎల్లప్పుడూ వారి వెన్నంటి ఉంటూ అండగా నిలిచిన వ్యక్తి రియాజ్ సర్ అని అ

మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో యువత పోరాడాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

చేర్యాల, మార్చి 19, ప్రభాతవార్త : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో యువత పోరాటాలు నిర్వహించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాల్లారెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు సిద్ధాంతాలను బలంగా నమ్మి పదహారు ఏళ్ళ వయస్సులో ఉద్యమంలో చేరి తెలంగాణాలో భూమి, భుక్తి, వెట్టిచాకిరి, బానిసత్వానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో పోరాడిన వ్యక్తన్నారు. కార్యక్రమంలో చెట్టిపెళ్ళి సత్తిరెడ్డి, కొంగరి వెంకటమావో,ముస్త్యాల ప్రభాకర్,రాళ్ళబండి నాగరాజు, బద్ది పడిగే కృష్ణారెడ్డి,బండకింది అరుణ్,రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపక్కనే చెత్తా.. పట్టించుకోని అధికారులు

కడవేర్గులోని ప్రధాన రహదారి పక్కనే ఉన్నా చెత్తా, చెదారం

చేర్యాల, మార్చి 19, ప్రభాతవార్త : చేర్యాల మండలం కడవేర్గు గ్రామంలో పంచాయతి అధికారుల పర్యవేక్షణ లోపంతో పారిశుధ్యలోపం స్పష్టంగా కనిపిస్తుంది. ప్రతి రోజు సేకరించిన చెత్తను గ్రామంలోని ప్రధాన రహదారి పక్కనే పారిశుధ్య కార్మికులు తీసుకొచ్చి డంపుచేయడంతో స్థానిక ప్రజలకే కాకుండా ఈరోడ్డు మీదుగా ప్రయాణించే ప్రయాణికులు ఈ దర్గంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు కురిస్తే అపరిశుభ్రత వల్ల అనేక రకాల వ్యాధులు సంభవించే అవకాశం ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామ శివారులో డంపింగ్ యార్డు ఉన్నా పంచాయతి అధికారులు వినియోగంలోకి తీసుకురాకపోగా రోడ్డుపక్కనే చెత్తా, చెదారం వేయడంతో అధికారుల తీరుపై ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రోడ్డుపక్కనే చెత్తను డంపు చేయకుండా డంపింగ్ యార్డులో వేయాలని ప్రజలు కోరుతున్నారు.

మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జీగా మంకిడి స్వామి

మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్‌రావుతో మంకిడి స్వామి

రాయపోల్, మార్చి 19 ప్రభాతవార్త : మెదక్ పార్లమెంట్ ఇంచార్జీగా మంకిడి స్వామిని నియమించినట్లు ఎస్సీమోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండెంటి శ్రీధర్ మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా మంకిడి స్వామి మాట్లాడుతూ.. నా మీద నమ్మకంతో మెదక్ పార్లమెంట్ ఇంచార్జీగా నియమించినందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి గారికి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండెంటి శ్రీధర్ గారికి,మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు గారికి,సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంగిడి మోహన్‌రెడ్డి గారికి, రాష్ట్ర బిజెపి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాని అన్నారు. మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్‌రావు భారీ విజయం సాధిస్తారని, దళిత సోదరి, సోదరులను ఏకం చేసి రఘునందన్‌రావు విజయానికి కృషి చేస్తానని పేర్కొన్నారు

అగ్రవర్ణ పేదల సంక్షేమానికి కృషిచేస్తా : గోవర్ధన్‌రెడ్డి



గోవర్ధన్‌రెడ్డికి నియామకపత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు

గజ్వేల్ టౌన్, మార్చి 19 (ప్రభాతవార్త): రెడ్డి సంఘం రాష్ట్ర యువత కార్యనిర్వాహక అధ్యక్షునిగా గజ్వేల్ నియోజకవర్గంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కూరెళ్ల గోవర్ధన్‌రెడ్డిని నియమిస్తూ రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్‌రెడ్డి, యువత అధ్యక్షుడు ఎలిమినేటి సుమన్‌రెడ్డిలు మంగళవారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ అగ్రవర్ణాలలో ఉన్న పేదల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని, ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ ఫలాలు వారు సద్వినియోగం చేసుకునేలా చూస్తానని తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు సంతోష్‌రెడ్డి, సుమన్‌రెడ్డి, బైరు ప్రణీత్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మర్కుక్, మార్చి 19 (ప్రభాతవార్త): మర్కుక్ మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన దేవి శంకరయ్య(48) సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బిజెపి మండల అధ్యక్షుడు సాయి రెడ్డి రాంరెడ్డి మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసహాయం అందజేశారు. ఆయనవెంట బిజెపి నాయకులు రాజేందర్ సింగ్, సుర్వి కృష్ణమూర్తి, కుశల్‌సింగ్, పాపోల్ల కొండల్ ఉన్నారు.

కెటిఆర్ అవినీతిపై విచారణ జరపాలి : అయిలేష్‌యాదవ్

హుస్నాబాద్, మార్చి 19, ప్రభాతవార్త : రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మాజీ మంత్రి కెటిఆర్ పురాతన రక్షిత మంచినీటి ట్యాంకులకు రంగులు పులిమి బిల్లులు తీసుకుని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసారని, దీనిపై తక్షణమే తక్షణమే విజిలెన్స్ అధికారులతో సమగ్ర విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు గొర్ల అయిలేష్‌యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్యక్రమంలో అతిపెద్ద అవినీతికి తెరతీసారని, అలాగే పైపుల కొనుగోలులోనూ అవినీతి జరిగిందని చెప్పారు. ట్యాంకుల రంగులకు, పైపుల విషయంలోనూ బంధువులకు కాంట్రాక్టులు ఇచ్చి దోపిడీ చేసారని అయిలేష్‌యాదవ్ మండిపడ్డారు. అవినీతి భాగోతంపై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. కార్యక్రమంలో నాయకులు సింగిల్ విండ్ చైర్మన్ బొలిశెట్టి శివయ్య, టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి, అశోక్‌యాదవ్, పెరుమాండ్ల నర్సాగౌడ్, మడప జైపాల్ రెడ్డి, అక్కు శ్రీనివాస్, సముద్రాల పద్మ,గోవర్ధనగిరి ఎంపిటిసి సభ్యురాలు గొర్ల స్వప్నయాదవ్, దొంతరవేన శ్రీనివాస్, చెరాల తిరుపతి, ఈసంపల్లి తిరుపతి, జంగం యాదయ్య, కుర్ర మల్లయ్యయాదవ్, ఊసకోయిల ప్రకాష్, పాతపల్లి సంపత్, కొలిపాక అశోక్, గుగులోతు రాంబాబునాయక్, ఏలేటి స్వామిరెడ్డి, ముకుందరెడ్డి, రజత, రమ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ రంజిత్‌రెడ్డి చేరికతో...

కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల్లో అయోమయం

బంట్వారం, మార్చ్,19 ప్రభాతవార్త : ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ పార్టీలు పార్లమెంట్ సమరామానికి సిద్ధమైతున్న నేపథ్యంలో పార్టీలు మారుతున్న నాయకుల తీరుతో క్షేత్ర స్థాయిలోని కార్యకర్తలు, నాయకులు జుట్లు పీకుంటున్నారు. రాజకీయాలలో శాశ్వత శత్రువులు, అంటూ ఉండరని చెపుతున్నప్పటికీ, అవి గ్రామ స్థాయిలోని పార్టీ కార్యకర్తల పై న తీవ్ర ప్రభావాన్ని ఇందుకు చెవేళ్ళ ఎంపీ రంజిత్‌రెడ్డి బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరడంతో మండల నాయకులు, కార్యకర్తలలో గందరగోళం నెలకొంది. ప్రస్తుతం గత మూడు నెలల క్రితమే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యార్థుల గెలుపు కొరకు ఒకరినొకరు, తిట్టుకున్న గ్రామాల్లోని కార్యకర్తలు నేడు ఏం చేయాలని మదన పడుతున్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థులుగా కాంగ్రెస్ పార్టీ నుండి గడ్డం ప్రసాద్ కుమార్, బీఆర్ఎస్ అభ్యర్థిగా మెతుకు ఆనంద్‌లు బరిలో ఉన్నారు. ఐతే అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆరేస్ అభ్యర్థి ఆనంద్ పట్ల మండలంలో కార్యక ర్తలు అంత ఉత్సహంతో పని చేయలేక పోయేవారు. దీన్ని గమనించిన అధి ష్టానం ఆనంద్ గెలుపు బాధ్యత ను ఎంపీ రంజిత్ రెడ్డికి అప్పగించింది. దీంతో ఎంపీ రంజిత్ రెడ్డి ఎలాగైనా ఆనంద్‌ను గెలిపించి కెసిఆర్ కు కా నుక గా ఇవ్వాలనే సంకల్పంతో గట్టి ప్రయత్నాలు చేశారు. గ్రామాల్లోని ప్రతి కార్యకర్తలకు మీకు నేను అండగా ఉంటానని చెప్పి బరోసా ఇచ్చారు. దీంతో కార్యకర్తలు బీఆర్ఎస్ గెలుపుకు పనిచేశారు. యువకులు, సీసియర్‌లు కాంగ్రెస్ కార్యకర్తలకు నిదుర లేకుండా చేశారు. ఎంపీ రంజిత్‌రెడ్డి పార్టీ పిరాయింపులకు పాల్పడి కాంగ్రెస్ కార్యకర్తలను సైతం బీఆరేస్‌లోకి చేర్చుకోవడం సవాలుగా మారింది. దీన్ని తీవ్రంగా భావించిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ప్రతి సవాలుగా తీసుకొని కాంగ్రేస్ అభ్యర్థి ప్రసాద్ కుమార్‌ను గెలిపించు కోవాలని కంకణం కట్టుకున్నారు. రాజకీయంలో ప్రసాద్ గెలుపు అనేది జీవన్మరణ సమస్యగా భావించారు. దీంతో తమ తమ అభ్యర్థుల గెలుపు కొరకు పని చేస్తున్న కార్యకర్తలు ఎంపీ రంజిత్ రెడ్డిపై తీవ్ర ద్వేశాన్ని పెంచుకున్నారు. పలు చోట్ల కార్యకర్తలు ఒకరినొకరిని తిట్టుకోవడం, గల్లాలు పట్టుకొనేంత వరకు వచ్చింది. ఎలాగోలాగ ఎన్ని కలు పూర్తి చేశారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అబ్యార్థి గెలుపొందడం,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం జరిగింది. అంతేకాక ప్రసాద్ కుమార్‌కు స్పీకర్ పదవి రావడం జరిగింది. ఇప్పటి వరకు బాగానే ఉన్న, పార్లమెంట్ ఎన్నికల వేళా బీఆర్ఎస్ ఎంపీ కాంగ్రెస్‌లోకిరావడం, తిరిగి చేవెళ్ల అభ్యర్థిగా పోటీలో ఉండబోతున్నారనే వార్తలు రావడం జరుగుతుంది. ఈ విషయంలో మండలం కాంగ్రెస్ నాయకులు ప్రస్తుతం ఎటు తేల్చుకోలేక పోతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమపైనే యుద్ధం ప్రకటించినట్లు ఉరుకులు, పరుగులు పెట్టించిన వారికి పని చేయాలా, వారి గెలుపు కొరకు మరొకరితో ఇప్పుడు పోటీ పడి గెలిపించాలా అంటూ ఒకరికొకరు చర్చించుకుంటున్నా రు. ఇదే చేవెళ్ల బరిలో జెడ్పి చైర్పర్సన్ సునీతారెడ్డి ఉంటె అది మరోలా ఉంటుం దని పేర్కొంటున్నారు. ఏది ఏమైనా అధిష్ఠానం నిర్ణయాలకు క్షేత్ర స్థాయిలోని కార్యకర్తలుఇలా అనుభవించాలా అంటూ ప్రశ్నించుకుం టున్నారు. రంజిత్‌రెడ్డి రాకతో కాంగ్రేస్ రెండు వర్గాలుగా చీలిపోవడం ఖాయమంటున్నారు కార్యకర్తలు.

ఎదురెదురుగా పోటాపోటిగా పనిచేసిన ఇరు పార్టీల కార్యకర్తలు నేడు కలిసి పనిచే యడం ఎంతవరకు పనిచేస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. ఎవరు ఉన్నప్పటి ఎవరు గెలుపువారిదే, మనం మాత్రం పేరుకు మాత్రామే పని చేయాలి అని చెప్పుకుంటుండం కొసమెరుపు.

పార్టీ పిరాయించే వారు మా వద్దకు రాకూడదు

పూటకొక పార్టీలో చేరే నాయకులు మావద్దకు రాకూడదని బీఆర్ఎస్ కార్యకర్తలు తీవ్రంగా మండిపడుతున్నారు. ఎంపీ రంజిత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో నేనే మీకు, మీరు నాకు అంటూ సాకులు చెప్పి, నేడు పార్టీ మారడం ఏంటని అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పుడు తమ పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు మరో నా యకుడు వచ్చి ఎదో సాకులు చెప్పి పని చేయించుకుంటారు అంటు అదిష్టానం తీరు ను తప్పుపడుతున్నారు.ఇది ఇలాగే ఉంటె పార్టీలో ఎవరు ఉండరని వాపోతున్నారు. నాయకులు అంకితాభావంతో పనిచేసి, కార్యకర్తలకు ఆదర్శంగా ఉండాలని, అలాంట ప్పుడే పార్టీలు నాలుగు కాలాలపాటు మనుగడ సాగిస్తాయని పేర్కొంటున్నారు.

ఔషధ రంగంలో బయోలాజికల్ కు మంచి భవిష్యత్తు

నర్సాపూర్ ,మార్చి 19 .ప్రభాతవార్త: ఔషధ రంగంలో బయోలాజికల్ కు మంచి భవిష్యత్తు ఉంటుందని రెడ్డీస్ ల్యాబరెటరీస్ వైస్ ప్రసిడెంట్ డాక్టర్ రాజశేఖర్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని విష్ణు ఫార్మసీ కళాశాలలో విద్యార్థుల, అధ్యాపకుల ఆభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెడ్డీస్ ల్యాబరెటరీస్ వైస్ ప్రసిడెంట్ డాక్టర్ రాజశేఖర్ , జెఎన్‌టియుకె హెవోడి డాక్టర్ భవాని లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బయోలాజికల్స్‌కు అత్యదిక ప్రాదాన్యత ఇవ్వాలని రాబోయే 20 సంవత్సరాల లో ఔషధ రంగాల్లో బయోలాజికల్స్ డోసెజ్ ఫామ్స్ కు అత్యధిక ప్రాదాన్యత సంతరించుకుంటుదని అన్నారు.ఫార్మారంగంలో మహిళలకు ఎక్కువగా అవకాశాలుంటాయని వారు తెలిపారు. ఈకార్యక్రమానికి ఫార్మసీ కౌన్సిల్ అప్ ఇండియా మెంబర్ డాక్టర్ ప్రబాకర్‌రెడ్డి ఆన్‌లైన్ లో పాల్గొని బయోలాజికల్ పట్ల విధ్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైఫర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. రమేశ్,కళాశాల హెచ్‌వోడిలు రాజెంద్రప్రసాద్. కె.వనిత, ప్రోగ్రామ్ కోఆర్డి నేటర్ ఫాహిమ్, చందన, సూర్యం, కళాశాల అధ్యాపక బృందం, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో అన్నదానం

శామీర్‌పేట, మార్చి 19, ప్రభాతవార్త

శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు జరుగగా, ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం జరిగిం ది. భారీ సంఖ్యలో భక్తులు పూజలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. శామీర్‌పేటకు చెంది ఇలాసాగరం రమేశ్-అరుణ దంపతులు వారి కుటుంబ సభ్యులు ప్రణయ్, సోనీ, విజయ వాడకు చెందిన పెనుమారల నిర్మల కుమారి-మారుతి దంపతులు అలాగే సాయి ,పోషిత, కృష్ణపూజ, ప్రవీణ్, మాదవ్, శామీర్‌పేటకు చెందిన యాస్కి శ్రీనివాస్ గౌడ్-విజయలక్ష్మి దంపతులు, యాస్కి శోభన్‌గౌడ్-వసంత దంపతులు వారి కుటుంబసభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

కొనసాగుతున్న రామేశ్వర వీరాంజనేయ క్షేత్రంలో విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు

-ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలి

-ప్రముఖ సినీనటుడు తల్వార్ సుమన్‌గౌడ్

ప్రత్యేక పూజలో పాల్గొన్న ప్రముఖులు, గ్రామ ప్రజలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రముఖ సినీ నటుడు తల్వార్ సుమన్‌గౌడ్, శేషగిరిరావు, లీలా లక్ష్మారెడ్డి దంపతులు

కడ్తాల్,మార్చి 19 ప్రభాతవార్త : మండల పరిధిలోని అన్నారెడ్డిపల్లి గ్రామ సమీపంలో ప్రకృతి రమణీయ కొండల మధ్య వెలసిన శ్రీరామేశ్వర వీరాంజనేయ క్షేత్రంలో, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూ షన్ వ్యవస్థాపకులు కార్పోలు లీలా లక్ష్మారెడ్డి దంపతుల సహకారంతో నూతనంగా నిర్మాణం గావించుకున్న ఆలయంలో మంగళవారం ఉదయం లీలా లక్ష్మారెడ్డి దంపతులు, ప్రముఖ సినీ నటుడు తల్వార్ సుమన్‌గౌడ్, బట్టర్‌ఫ్లై సిటి మేనేజింగ్ డైరెక్టర్ అండ్ ఛైర్మన్ శేషగిరిరావు, ఆలయ అర్చకులు గణపతిపూజ, చతుర్థశ, కలశ అభిషేకం, జలాదివాసం, ఆదివాసత్రయ హోమం, పలు పూజా కార్యక్రమా లు నిర్వహించారు. అనంతరం సినీ నటుడు తల్వార్ సుమన్‌గౌడ్ మాట్లాడుతూ గ్రీన్ రెవల్యూషన్ వ్యవస్థాపకురాలు లీలా లక్ష్మారెడ్డి పర్యావరణ కోసం నిరంతరం చెట్లను పెంచుతూ, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి, అనుమసుపల్లి గ్రామం లో శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయం, సరస్వతి శివపార్వతుల విశ్వప్రతిష్ట నిర్వహించి ప్రతి ఒక్కరు భక్తిమార్గంలో నడిపిస్తున్నటువంటి లీలా లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన ప్రముఖులను లీలా లక్ష్మారెడ్డి దంపతులు , ఆలయ అర్చకులు శాలువాతో సన్మానం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ నటుడు తల్వార్ సుమన్‌గౌడ్, బట్టర్‌ఫ్లై సిటీ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ ఛైర్మన్ శేషగిరిరావు, ఈడి రమేష్, వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవిందర్, మాజీ సర్పంచ్ పోతుగంటి శంకర్, ఆలయ అర్చకులు గ్రామ భజన బృందం గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

బంట్వారం మండల అభివృద్ధిపై స్పీకర్ ప్రత్యేక దృష్టి

-రూ. 3 కోట్లతో సిసి రోడ్ల అభివృద్ధి పనులు పూర్తి

-త్వరలో పిఆర్, ఆర్ అండ్ బి రోడ్ల అభివృద్ధి

-ఎంపీపీ ప్రభాకర్, పార్టీ అధ్యక్షుడు పోచారం వెంకటేశంలు

మాట్లాడుతున్న ఎంపీపీ ప్రభాకర్, పార్టీ అధ్యక్షుడు పోచారం వెంకటేశం

బంట్వారం, మార్చ్ 19 ప్రభాతవార్త : గత పదియేండ్లుగా నిరాదరణకు గురైన బంట్వారం మండల అభివృద్ధికి నేడు రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక దృష్టి పెట్టి కోట్లాది నిధులు అందిస్తున్నారని ఎంపీపీ ప్రభాకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోచారం వెంకటేశంలు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోవారు మాట్లాడుతూ ఇప్పటివరకు మండలానికి 2 కోట్ల 82 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణం చేయ డం జరిగిందని వారు చెప్పారు. ప్రతి గ్రామంలో రూ.10.00లక్షల నుండి రూ.60.00లక్షల నిధులతో సిసి రోడ్లుప నుల ు మంజూరు చేసి, ప నులు సైతం పూర్తి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామాలకు ఉన్న లింకు రోడ్లు పిఆర్, ఆర్‌అండ్‌బి రోడ్ల ను అభివృద్ధి చేసేందుకు ఇప్పటికె ప్రతి పాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. త్వరలో వాటి ప నుల ు సైతం ప్రారం భించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వారు చెప్పారు. వీటిలో తొరుమామిడి-యాచారం ఆర్‌అండ్‌బి రోడ్డును డబుల్ లైన్ గా మారుస్తారన్నారు. అదేవిధంగా పంచాయ తీరాజ్ రోడ్లు నూతనంగా బండమీదిపల్లి గేట్ నుండి బొప్పనారం వరకు, బస్వపూర్-తొరుమామిడి సబ్‌స్టేషన్ వరకు రీబీటి నిర్మాణం పనులు చేయనున్నారు. కాల్‌ఖోడ- బంట్వారం, బంట్వారం-కొల్లంబసవేశ్వర టెంపుల్ వరకు, బంటా రం-కొత్తపల్లి, బుగ్గపూర్-మాద్వపూర్ రోడ్లను బీటీ రోడ్లుగా మార్చేందుకు ప్రతిపా దనలు చేయడం జరిగిందని చెప్పారు. వీటి నిర్మాణం సహితం త్వరలో చేపట్టను న్నట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, పార్టీ నాయకు లు యాదగిరి, పురుషోత్తం, సంగమేశ్వర్, రాధాకృష్ణ గౌడ్, సంజీవ్, ఇసాక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు...

- ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల సమాక్షంలో పార్టీలో చేరుతున్న నాయకులు

- మాజీ సర్పంచులు, ఎంపీటీసీల చేరికలు



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న చౌలపల్లి మాజీ సర్పంచి, తదితరులు

షాద్‌నగర్, మార్చి 19, (ప్రభాతవార్త) : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిలు పావులు కదుపుతున్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తు ఇతర పార్టీల నాయకులను విరివిగా పార్టీలో చేర్చుకుంటున్నారు. అందులో భాగంగానే మంగళవారం ఫరూక్ నగర్ మండలం చౌలపల్లి, గంట్లవెల్లి మాజీ సర్పంచులు నుష్రత్ రుక్సానా, కర్రోళ్ల యాదమ్మయాదయ్యలతో పాటు సుమారు 90 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోచేరారు. పార్టీ కార్యాయలంలో ఎమ్మెల్యే సమాక్షంలో మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భారీగా చేరిన ఇతర పార్టీల నాయకులకు వారు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ... పార్టీకి పూర్వ వైభవం వస్తుందని, సీఎం రేవంత్‌రెడ్డి చేపతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని వారు పేర్కొన్నారు. గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ గ్రామాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని నేడు వారి నుం చి విముక్తిని పొందుతూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. వచ్చే పా ర్లమెంట్ ఎన్నికల్లో పాలమూరు అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిం చడం ఖాయమని, అందుకు ప్రతి కార్యకర్త కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రఘునందన్‌రావును కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న బిజెపి నేతలు

రఘునందన్‌రావును కలిసిన బిజెపి నాయకులు

నర్సాపూర్, మార్చి 19, ప్రభాతవార్త: మెదక్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్‌రావును హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో మంగళవారం నర్సాపూర్ నియోజకవర్గ వివిద మండలాల బిజెపికి చెందిన అధ్యక్షులు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలూవాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రఘునందన్‌రావు బిజెపి పార్టీ తరపున మెదక్ పార్లమెంట్ అభ్యర్థి గా ఎన్నికల బరిలో ఉన్నందున ఆయన గెలుపునకు కృషి చేస్తామన్నారు. అదేవిదంగా మెదక్ గడ్డ పై కాషాయం జెండా ఎగుర వేస్తామన్నాదీమాను వారు వ్యక్తం చేశారు.ఈ మేరకు రఘునందన్‌రావును కలిసిన వారిలో నర్సాపూర్ బిజెపి పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ మండల బిజెపి అధ్యక్షులు నీలినాగేశ్, హత్నూర మండల బిజెపి అధ్యక్షులు నాగప్రభుగౌడ్,కొల్చారం మండల బిజెపి అధ్యక్షులు దయాకర్‌గౌడ్,శివ్వంపేట మండల బిజెపి అధ్యక్షులు రవి,చిలిపిచెడ్ మండల బిజెపి అధ్యక్షులు రాకేశ్‌తో పాటు నియోజకవర్గంలోని బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వీయ అవగాహనే ఎయిడ్స్ వ్యాప్తిని అరికడుతుంది

పటాన్‌చెరు, మార్చి 19,ప్రభాతవార్త: ప్రతి ఒక్కరి స్వీయ అవగాహనే హెచ్ఐవీ ఎయిడ్స్‌ని అరికడుతుందని వక్తలు అభిప్రాయ పడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంఘం (టీఎస్ఏసీఎస్) మంగళవారం గీతం డిమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరబాద్‌లో జీవ నైపుణ్యాల ద్వారా హెచ్ఐవి నివారణపై ఒక రోజు సదస్సును నిర్వహించింది. గీతమ్‌లోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు. టీఎస్ఏసీఎస్ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ పినపాటి ప్రసాద్, కాకతీయ విశ్వవిద్యాలయం డీన్ ప్రొ. పింగళి నరసింహారావు, టీఎస్ఏసీఎస్ సంయుక్త డైరెక్టర్ టీఎన్ స్వామి, అసిస్టెంట్ డైరెక్టర్ జి రమేష్, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ తదితరులు పాల్గొని, లెఫ్ట్ స్కిల్స్ ద్వారా హెచ్ఐవీ నివారణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విశ్వవ్యాప్తంగా, దేశంలో ముఖ్యంగా తెలంగాణలో హెచ్ఐవీ కేసుల భయంకరమైన గణాంకాలను ఈ సందర్భంగా వారు ప్రముఖంగా ప్రస్తావించారు. నిర్ణయం తీసుకోవడం, విమర్శనాత్మక ఆలోచన, భావప్రకటన, భావోద్వేగం ఒత్తిడిని అధిగమించడంతో సహా హెచ్ఐవీ నివారణలో సహాయపడే పది ముఖ్యమైన జీవన నైపుణ్యాలను నిపుణులు వివరించారు.

ప్రముఖ కళాకారిణి డాక్టర్ నీనా ప్రసాద్ నృత్య ప్రదర్శన

ప్రముఖ కళాకారిణి డాక్టర్ నీనాప్రసాద్ మోహినియాట్టం నృత్య ప్రదర్శన మంగళవారం గీతం యూనివర్సిటీలో జరిగింది. ఈ ప్రదర్శనను స్పిక్ మెకే హెరిటేజ్ క్లబ్ సహకారంతో స్టూడెంట్ లెఫ్ట్ డైరెక్టరెట్ నిర్వహించింది. గురువుకు నివాళిగా చొల్కెట్టుతో శాస్త్రీయ నృత్య పారాయణం ప్రారంభమైంది. తర్వాత వసుంధర సుందర ధార భూమి ప్రదర్శన గాత్రానికి తగ్గ అభినయంతో అలరించింది ఆ తరువాత ప్రతిభా తే రచించిన పద వర్ణనతో కొనసాగి తిల్లానాతో ముగిసి, ప్రేక్షకులను ఆనంద డోలికల్లో ముంచేసింది. మాధవన్ సంపూత్రి సీపీ

బోరంచ నల్లపోచమ్మ తల్లి ఆలయ హుండీని లెక్కిస్తున్న దృశ్యం

నల్లపోచమ్మ హుండీ ఆదాయం రూ. 7 లక్షలు 71 వేలు

మనూర్, మార్చి 19, ప్రభాతవార్త: మండలంలోని బోరంచ గ్రామంలో కొలువున్న నల్లపోచమ్మ తల్లి ఆలయ హుండీని మంగళవారం లెక్కించారు. ఆలయంలో ఉదయం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి హుండీ ఆదాయాన్ని లెక్కించగా భక్తులు అమ్మవారికి మొక్కుబడిలో భాగంగా రూ. 7,71,618 సమర్పించుకున్నట్లు ఇఓ మోహన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు, అర్చకులు శ్రీకాంత్ స్వామి, సిద్దుస్వామి, నాగయ్యస్వామి, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

బిజెపి మండల కమిటీ నియామకం

బిజెపి మండల కమిటీని ప్రకటిస్తున్న ఓంకార్ యాదవ్

న్యాల్‌కల్, మార్చి 19, ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గాన్ని మంగళవారం మండల అధ్యక్షుడు ఓంకార్‌యాదవ్ ప్రకటించారు. పార్టీ మండల ఉపాధ్యక్షులుగా ఉషల్ రాములు, శ్రీకాంత్‌ముదిరాజ్, సతీస్‌గుప్తా, మధుసూదన్‌రెడ్డి గోపాల్, సంతోష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా రాహుల్‌పాలింకార్, శ్రీకాంత్, మల్లేష్, భీమ్‌యాదవ్, కార్యదర్శులుగా శివకుమార్, కె.కృష్ణ, దౌలప్ప, అనిల్‌యాదవ్, సంతోష్‌పాటిల్, సంతోష్ రెడ్డి, నర్సింహా, కోశాధికారిగా నాగిరెడ్డి, అధికార ప్రతినిధిగా దిలీప్ యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షుడిగా వాసు మాడివల్, ఉపాధ్యక్షులుగా దినేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా నర్సింలు, కిసాన్ మోర్చా అధ్యక్షులుగా కాశీనాథ్, ఉపాధ్యక్షులుగా పవన్ మహారాజ్, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా కమ్మరి సంగీత, మైనార్టీ మోర్చా అధ్యక్షులుగా యండి సద్దాం, గిరిజన మోర్చా అధ్యక్షులుగా అరవింద్‌చౌహాన్, ఓబిసి మోర్చా అధ్యక్షులుగా అనిల్ ముదిరాజ్, సోషల్ మీడియా కన్వీనర్‌గా ఉప్పరి మల్లేష్, కార్యవర్గ సభ్యులుగా పండు, ఓనంరెడ్డి, ఏ రాములు, లావేష్ పాటిల్‌లను నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షులు ఓంకార్ యాదవ్ పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు

వడ్డి గ్రామంలో కాంగ్రెస్‌లో చేరుతున్న బిఆర్ఎస్, బిజెపి నాయకులు

న్యాల్‌కల్, మార్చి 19, ప్రభాతవార్త: మండలంలోని వడ్డి గ్రామానికి చెందిన బిఆర్ఎస్, భారతీయ జనతా పార్టీ నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండంగారి తిరుపతిరెడ్డి తెలిపారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరగా శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి సురేష్‌కుమార్ శెట్కార్‌ను భారీ మెజార్టీలో పార్లమెంట్ మెట్లు ఎక్కేలా ఆశీర్వదించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో నాయకులు బల్‌రాంరెడ్డి, వడ్డి సునీల్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరుతున్న బిఆర్ఎస్ కార్యకర్తలు

నారాయణఖేడ్, మార్చి 19 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పలు అభివృద్ధి పనులు చూసి ఆ పార్టీలో చేరుతున్నట్లు నారాయణఖేడ్ మండల పరిధిలోని సత్యగామ గ్రామస్తులు తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే పి. సంజీవరెడ్డి నివాసంలో 250 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ నుంచి కాం గ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పలు అభివృద్ధి పనులను చూసి బిఆర్ఎస్ పార్టీని విడిచి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, భోజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ పండరిరెడ్డి, గోవింద్‌నాయక్, కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వీరభద్ర స్వామి దేవాలయ హుండీ లెక్కింపు

గుమ్మడిదల, మార్చి19 ప్రభాతవార్త: గుమ్మడిదల మండలం బొంతపల్లి వీరన్నగూడెం వీరభద్ర స్వామి దేవాలయం హుండీ లెక్కింపు మంగళవారం ఆలయ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, ఆలయ కార్య నిర్వహణ అధికారి పి. శశిధర్, జిల్లా దేవాదాయ అధికారుల ఆదేశానుసారం రాజరాజేశ్వరి (కామా రెడ్డి) వారి బృందం చేత హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. 13 లక్షల 12 వేల 268 రూపాయల హుండీ ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. అన్నదాన సత్రం ఆదాయం 70 వేల 55 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి శశిధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆటేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నబోయిన వేణు, డి. కుమార్, యాదగిరి, మాజీ ధర్మకర్త లక్ష్మీనారాయణ, దేవాలయ అర్చకులు శివనాగులు, సిబ్బంది సోమయ్య, రవీంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు నిర్వహిస్తున్న దృశ్యం

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోండి

◆ అల్లాదుర్గం ఐబి వద్ద బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి ◆ మండల సర్వ సభ్య సమావేశంలో సభ్యుల డిమాండ్

అల్లాదుర్గం, మార్చి 19, ప్రభాతవార్త: ఎండాకాలం సమీపించినందున గ్రామాల్లో ముందుస్తుగా తాగునీటి కొరత ఏర్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ప్రజల గొంతులు ఎండుతున్నాయని మండల సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఎంపిపి అధ్యక్షులు అనిల్ కుమార్‌రెడ్డి అధ్యక్షతననిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ మండలంలోని ముప్పారం తండా, అప్పాజిపల్లి తండా తదితర గ్రామాలకు మంచినీరు అందడం లేదని గ్రామస్థులు వాపోతున్నట్లు పేర్కొనగా సింగూరు ప్రాజెక్టు నుంచి నీరు సరిగ్గా రావడం లేదని, ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపినా ప్రయోజనం లేకుండాపోయిందని మిషన్ భగీరథ ఏఈ రాఘనాథ్ సమాధానం ఇచ్చారు. గ్రామాల్లోని చెరువుల నుంచి ఆయకట్లు భూములకు నీరుడు కులస్థులు సాగునీరు అందించేవారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం నీరుడి గ్రామ సేవకులను విధుల నుంచి తొలగించడంతో చెరువుల నుంచి పంటపొలాలకు సాగు నీరు అందించేవారు కరువయ్యారని సభ్యులు విచారం వ్యక్తం చేశారు. నీరుడు కులస్థులను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విధుల్లోకి తీసుకోవాలని సభ్యులు డిమాండ్ చేశారు. అల్లాదుర్గం ఐబి చౌరస్తా వద్ద ప్రయాణీకులకు బస్‌షెల్టర్ లేక పడుతున్న పాట్లను ప్రభాతవార్త ప్రత్యేక కథనం ప్రచురించిన విషయాన్ని మండల సభ్యులు, అధికారులు ప్రత్యేకంగా చర్చించుకుని, వెంటనే ఆర్టీసి అధికారులు బస్‌షెల్టర్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపిపి అధ్యక్షులు అనిల్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉపాధి హామినిధులతో గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంపిటిసి సభ్యులను ఆహ్వానించకపోవడం సరికాదని ఎంపిటిసి సభ్యులు ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సతీస్, ఎంపిడిఓ శంకర్, వైద్యాధికారి సారిక సయ్యద్, దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యులు కాశానీథ్, ఆయా గ్రామాల ఎంపిటిసి సభ్యులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

అల్లాదుర్గం ఐబి చౌరస్తా వద్ద బస్‌షెల్టర్‌ను ఏర్పాటు చేయాలంటున్న ఎంపిపి అధ్యక్షులు అనిల్‌కుమార్‌రెడ్డి

వడగళ్లవానకి నష్టపోయిన వరిపంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

మండలంలో ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వాన అన్నదాతకు అపార నష్టం

నిజాంపేట, మార్చి 19, ప్రభాతవార్త : సోమవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వాన వల్ల నిజాంపేట, బచ్చురాజ్‌పల్లి, నస్కల్, నందిగామ, కల్వకుంట్ల, నార్లాపూర్, చల్మెడ రెవెన్యూ గ్రామాలకు చెందిన మొక్కజొన్న, వరి పంట దెబ్బతిన్నది. నిజాంపేట మండల వ్యాప్తంగా 1329 ఎకరాల్లో వరి పంట, 206 ఎకరాల్లో మొక్కజొన్న నేలకొరిగినట్లు వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనా నివేదికను ఉన్నతాధికారులకు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి రాజ్‌నారాయణ, ఏవో టెక్కికల్ సతీష్ దెబ్బతిన్న వరి మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారిని కావేరి రైతులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు

70 ఎకరాల్లో వరి....12 ఎకరాల్లో మొక్కజొన్న దెబ్బతిన్నట్లు అంచనా

రామాయంపేట, మార్చి 19, ప్రభాతవార్త : సోమవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వాన వల్ల రామాయంపేట మండలంలోని రాయలాపూర్, సుతార్‌పల్లి, శివాయిపల్లి, దొంగల ధర్మారం తదితర గ్రామాల్లో మొక్కజొన్న, వరి పంట దెబ్బతిన్నది. రామాయంపేట మండల వ్యాప్తంగా 70 ఎకరాల్లో వరి పంట 12 ఎకరాల్లో మొక్కజొన్న నేలకొరిగినట్లు ప్రాథమిక అంచనా నివేదికను ఉన్నతాధికారులకు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాజ్‌నారాయణ రాయిలాపూర్ గ్రామంలో దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతుతోపాటు వ్యవసాయ విస్తీర్ణాధికారిని స్రవంతి పాల్గొన్నారు.

బీరప్ప ఆలయాభివృద్ధికి భూషణం ఆర్థిక సహాయం

అల్లాదుర్గం, మార్చి 19, ప్రభాతవార్త: మండల పరిధిలోని ముస్లాపూర్ గ్రామంలోని బీరప్పస్వామి ఆలయంలో కొనసాగుతున్న జాతర మహోత్సవాల్లో కాంగ్రెస్ నాయకులు దేవ భూషణం పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తన వంతుగా ఆలయానికి 10వేల రూపాయలను గొల్ల కురుమ సంఘం అధ్యక్షులు బీర్ల మొగులయ్య, ఉపాధ్యక్షులు హనుమయ్యలకు అందించారు. భూషణంకు సంఘం సభ్యులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయిబాబా, డప్పు కిష్టయ్య, మున్నూరి కిష్టయ్య, గార్లపల్లి మల్లేశం, గొల్ల కురుమ సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

దినెస్ట్ వృద్ధాశ్రమంలో న్యాయ అవగాహన సదస్సు

మాట్లాడుతున్న ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావు

సంగారెడ్డి టౌన్, మార్చి 19, ప్రభాతవార్త: జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్‌రావు సూచనల మేరకు మంగళవారం అమీన్‌పూర్‌లోని ది నెస్ట్ వృద్ధాశ్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జె హనుమంతరావు ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి హనుమంతరావు మాట్లాడుతూ వృద్ధులపట్ల వివక్ష చూపరాదని సూచించారు. ఆశ్రమంలోని వృద్ధుల యోగక్షేమా లపై న్యాయమూర్తి ఆరా తీశారు. ఆశ్రమ పరిసరాలను న్యాయమూర్తి పరిశీలించి చట్టాలపై అవగాహన కల్పించారు. సమస్యలు ఉంటే లీగల్ సర్వీసెస్‌ను సంప్రదించాలని వృద్ధులకు సూచించారు. కార్యక్రమంలో ది నెస్ట్ వృద్ధాశ్రమ సిబ్బంది, వృద్ధులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేసిన టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

వెల్దుర్తి, మార్చి19 ప్రభాతవార్త: మండల పరిధిలోని మానెపల్లి గ్రామానికి చెందిన గొల్ల మల్లయ్య ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నాడు. కాగా ఎల్‌వోసీకి దరఖాస్తు చేసుకోగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.2 లక్షల ఎల్‌వోసీని టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి మంగళవారం వారికి అందజేశారు. ఎల్‌వోసీని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ పోతిరెడ్డి, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రఘునందన్‌రావును కలిసి దయాకర్‌గౌడ్

కొల్చారం, మార్చి19 ప్రభాతవార్త: బిజెపి మెదక్ లోక్‌సభ అభ్యర్థి రఘునందన్‌రావును మంగళవారం ఆ పార్టీ మండల అధ్యక్షులు పాతూరి దయాకర్ గౌడ్ మార్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.

రఘునందన్‌రావుకు పుష్పగుచ్చం అందజేస్తున్న దయాకర్‌గౌడ్

రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ దృశ్యం

రైతులు లేని రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్

కొల్చారం, మార్చి 19 ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమానికి రైతుల నుండి స్పందన కరువైంది. మంగళవారం కొల్చారం గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశం మంచిదే కాని.. క్రింది స్థాయి అధికారుల సమాచార లోపమో.. మరి ఏమో కానీ కొల్చారంలో నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌కు రైతులు కరువయ్యారు. కేవలం కాన్ఫరెన్స్ హాల్‌లో ఒక్క రైతు కనిపించాడు. మిగితా వారంతా అధికారులే. ఇలా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ రైతులకు ఉపయోగ పడేలా వ్యవసాయ అధికారులు చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

ఆరోగ్యలక్ష్మీ భోజనాలు గర్భిణీలు తప్పకుండా తీసుకోవాలి

గర్భిణీలకు సీమంతం నిర్వహిస్తున్న దృశ్యం

శివ్వంపేట, మార్చి 19 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం మెదక్ డీడబ్ల్యూవో బ్రహ్మాజీ ఆదేశానుసారం పోషణ్ పక్వాడ్‌లో భాగంగా సీమంతాలు, అన్న ప్రాసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డీడబ్ల్యూవో బ్రహ్మాజీ, నర్సాపూర్ ఐసీడీఎస్ సీడీపీవో హేమభార్గవిలు ముఖ్య అతిథులుగా హాజరై ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లులకు చిరుధాన్యాలు, పోషకాహారంపై అవగాహణ కల్పించడం జరిగింది. ప్రతి రోజు తినే ఆహారంలో చిరుధాన్యాలతో పాటు ఆకు కూరలు కలిపి తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆరోగ్య లక్ష్మీ భోజనాలను గర్భిణీలు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని డీడబ్ల్యూవో బ్రహ్మాజీ, సీడీపీవో హేమభార్గవిలు మాట్లాడుతూ అన్నారు. అంగన్వాడీ టీచర్లు తయారు చేసిన ప్రీ స్కూల్ మెటీరియల్‌ను చూసి అభినందించారు. ప్రీ స్కూల్ మెటీరియల్ ద్వారా పిల్లలకు ప్రతి రోజు కార్యక్రమాలపై వివరించాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ పాలసీ ద్వారా ప్రాథమిక విద్యాబోధన జరుగుతుందని, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అంగన్వాడీ కేంద్రాలు నడుస్తున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ సంతోష, టీచర్లు ఎం. నవీన, కృష్ణవేణి, హెల్పర్లు పాల్గొన్నారు. అనంతరం తిమ్మాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ్ ర్యక్రమాలు జరిపించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వసుమతి, టీచర్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఫోటో7: పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పౌష్టికాహారంపై అవగాహన సదస్సు

పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గుమ్మడిదల, మార్చి19 ప్రభాతవార్త: అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ్ పౌష్టికాహారంపై చిన్నారుల తల్లిదండ్రులకు సీడీపీవో చంద్రకళ ఆధ్వర్యంలో సూపర్‌వైజర్ కవిత అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రకళ మాట్లాడుతూ వీరన్నగూడెం అంగన్వాడీకేంద్రంలో మంగళవారం పోషణ పక్వాడ పౌష్టికాహారంపై ఈనెల 11 నుండి 23 వరకు నిర్వహిస్తున్నటువంటి పోషణ పక్వాడ్ పౌష్టికాహారంపట్ల చిన్నారుల తల్లి దండ్రులకు తక్కువ ఖర్చుతో పోషకవిలువలు ఎక్కువ ఉన్నటువంటి ఆహారం తినిపించాలని సూచించారు. ప్రతిఒక్కరి ఇంట్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకొని ఆకు కూరలు, పౌష్టికాహారం కలిగిన కూరగాయల మొక్కలను పెంపకం పెంచుకోవాలన్నారు. మన కుటుంబంలో కిచెన్ గార్డెన్ నుండి తాజా ఆకు కూరలు కూరగాయలు వస్తాయని, వాటి వల్ల ఎన్నో పోషక విలువలు కలిగి ఉన్న వంటకాలు చేసి చిన్నారులకు తినిపించాలని తెలిపారు. అనంతరం చిన్నారులకు అర్థమయ్యేరీతిలో వివిధరకాల బొమ్మలను తయారు చేసి వాటిని చూపిస్తూ టీచర్లు బోధించడం జరిగింది. కార్యక్రమంలో మండల అంగన్వాడీ టీచర్లు భూలక్ష్మీ, ప్రమీల, స్వప్న, సునీత, శైలజ, పోచమ్మ, సుజాత, వరలక్ష్మీ, సంగీత, నాగేశ్వరి, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి రెండవ పరీక్ష

కొల్చారం, మార్చి19 ప్రభాతవార్త: మండలంలోని పరీక్ష కేంద్రాలలో మంగళవారం జరిగిన పదవ తరగతి రెండవ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు మండల విద్యాధికారి నీలకంఠం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రమైన కొల్చారంలోని సెంటర్ ఏలో 192 మంది విద్యార్థులకు 192 మంది విద్యార్థులు, సెంటర్ బీలో 124 మంది విద్యార్థులకు 124 మంది విద్యార్థులు, రంగంపేటలోని సెంటర్ ఏలో 190 విద్యార్థులకు 190 విద్యార్థులు, సెంటర్ బీలో 80 మంది విద్యార్థులకు 80 మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాసినట్లు వివరించారు. మొత్తం 586 మంది విద్యార్థులకు గాను 586 మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాసినట్లు ఆయన తెలిపారు.

గూడురులో పశువులకు గాలికుంట టీకాలు

నాగల్‌గిద్ద, మార్చి 19, ప్రభాతవార్త: మండలంలోని గూడుర్ గ్రామంలో మంగళవారం మూగ జీవాలకు గాలికుంట టీకాలువేశారు. గ్రామంలోని 168 పశువులకు గాలికుంట టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి నేతజీ, అసిస్టెంట్ లక్ష్మి ఆధ్వర్యంలో పశువులకు టీకాలువేశారు. పశువులకు సీజనల్ వ్యాధులు సోకుండా ఉండేందుకు రైతులు విధిగా తమ పశువులకు గాలికుంట టీకాలు వేయించుకోవాలని సూచించారు. పశువులు ఆరోగ్యంగా ఉంటేనే రైతులు ప్రయోజనం అందుకునే అవకాశాలు ఉంటాయని, అందుకు రైతులు తమ పశువులు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

మోడల్ స్కూల్‌కు న్యాప్‌కిన్ వెండింగ్ మిషన్

రామచంద్రాపురం, మార్చి 19, ప్రభాతవార్త:మండలంలోని వెలిమెలలోని తెలంగాణ మోడల్ పాఠశాల, జూనియర్ కళాశాలకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలోని పేస్విఫ్ టెక్నాలజీస్ ఉద్యోగులు మంగళవారం తమ వంతు సహకారం అందించారు. పేస్విఫ్ టెక్నాలజీస్ ఉద్యోగులు సేకరించిన రూ. 36 వేలతో పాఠశాలలో టాయిలెట్‌లో శానిటరీ న్యాప్‌కిన్ వెండింగ్ మిషన్‌ను ఏర్పాటు చేయించినట్లు ప్రిన్సిపాల్ ఎ.రాంప్రసాద్ తెలిపారు. అలాగే విద్యార్థులకు చాక్లెట్‌లను అందించారన్నారు. పేస్విఫ్ టెక్నాలజీస్, మిస్టర్ ప్రవీణ్ ఉద్యోగులకు ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

సిద్దిపేటకు చేరుకున్న సద్గురు మహాదేవ్‌స్వామీజీ పాదయాత్ర

సిద్దిపేట రూరల్, మార్చి 19, ప్రభాతవార్త : ఆది జగద్గురు రేణుకఆచార్య జయంతి ఉత్సవాలలో భాగంగా సద్గురు మహాదేవ్ స్వామీజీ ఆధ్వర్యంలో కామారెడ్డిజిల్లా గుడిమెట్ నుంచి ప్రారంభమైన మహా పాదయాత్ర మంగళవారం సిద్దిపేటకు చేరుకుంది. మహా పాదయాత్రలో భాగంగా సిద్దిపేటలో వీరశైవ లింగ బలిజ సమాజం అధ్వర్యంలో పార్థివ కోటిలింగాల దేవాలయంలో అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సద్గురు మహాదేవ్‌స్వామిజీ ప్రవచనలు, సిద్దాంత శికామణి, పంచాచారంలు వివరించారు. మహా పాదయాత్రకు వీరశైవ లింగ బలిజ సమాజం సిద్దిపేట ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. కోటిలింగాల దేవాలయం నుంచి మహా పాదయాత్ర కొమురవెల్లికి భారీ ర్యాలీగా వెళ్లింది. మహా పాదయాత్ర యాదాద్రి జిల్లా కొలనుపాకు వరకు సాగుతుందని నిర్వహకులు తెలిపారు. కార్యక్రమంలో వీరశైవలింగ బలిజ సమాజం గౌరవాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరకుల్ల శివప్ప, జిల్లా గౌరవాధ్యక్షులు అకుల భద్రప్ప, జిల్లా అధ్యక్షులు అకుల ప్రశాంత్, పట్టణ అధ్యక్షులు బావుపల్లి యాదగిరి, మాజీ అధ్యక్షులు అనుముల మల్లేశం, కార్య వర్గ సభ్యులు, భద్రయ్య, మల్లేశం, రాజు, నరకుల్ల మల్లేశం, అనుముల నాగ రాజు, బద్రి నాగరాజు, శివలింగం, గందె శ్రీనివాస్, బుక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఐనాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

కొమురవెల్లి, మార్చి 19, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఐనాపూర్ హై స్కూల్‌లో లైన్స్‌క్లబ్, హైదారాబాద్ ఎవరెస్ట్, లైన్స్ క్లబ్ అఫ్ అమాగల్ అధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో 500 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, టుడిఈకో అలాగే కంటి పరీక్షలు, జనరల్ చెకప్ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లైన్స్‌క్లబ్ డాక్టర్స్ మహేందర్‌రెడ్డి, డాక్టర్ దామోదర్‌రెడ్డి, కృష్ణ, మహేష్‌కుమార్, క్లబ్ అధ్యక్షులు అరవింద్‌కుమార్, కార్యదర్శి రవీందర్, ఉమాశంకర్‌గౌడ్, అమరేందర్‌రెడ్డి, హరినారాయణ, మహేందర్ కుమార్, రఘు, స్వామిగౌడ్, రాజేందర్‌రెడ్డి, రాములు,వేణుగోపాల్, సోమసుందర్, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పలుగుమీది నల్లపోచమ్మ ఆలయం ఉత్సవ కమిటీ ఎన్నిక

హత్నూర మార్చి 19,ప్రభాతవార్త: హత్నూర మండలం శేర్‌ఖాన్‌పల్లి గ్రామం పరిధిలోని పలుగుమీది నల్ల పోచమ్మ ఆలయం ఉత్సవ కమీటిని సంగారెడ్డి జిల్లా దేవదాయ ధర్మదాయశాఖ కమీషనర్ అనిల్ కుమార్ ప్రకటించారని నూతనంగా నియామకమైన అధ్యక్షులు కమ్మరి నర్సింహ్మాచారి ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షులుగా శేర్‌ఖాన్‌పల్లి గ్రామానికి చెందిన కమ్మరి నర్సింహాచారి, సభ్యులుగా ఎస్.లక్ష్మన్‌గౌడ్, కె.స్వరూప, కె.స్వామీ, సి.హెచ్.పాటెల్ల దశరథ, జి.శంకరయ్య, ఎం.శ్రీకాంత్‌లు (ఎక్స్ ఆఫిషియో) ఎన్నికయ్యారని అధ్యక్షులు తెలిపారు. ఉత్సవ కమిటీ ఏప్రిల్ 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఆమలులో ఉంటుంది ప్రకటనలో తెలిపారు. ఆలయ ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు నూతన అధ్యక్షులు తెలిపారు.

రెండవరోజు పదిపరీక్షల్లో 98.8శాతం విద్యార్థులు హాజరు

సంగారెడ్డి మున్సిపాలిటీ, మార్చి 19,ప్రభాతవార్త: పదవ తరగతి పరీక్షలలో రెండవరోజు మంగళవారం జరిగిన పరీక్షలలో 99.8శాతం మంది విధ్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని జిల్లా విధ్యాదికారి ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 22017 మంది విధ్యార్థులు హాజరు కావలసి ఉండగా, 21075 మంది హాజరయ్యారని,42మంది గైర్హజరయ్యారని తెలిపారు. డిఇఓ కందిమండలంలో 3కేంద్రాలను,పటాన్‌చెరువు మండలంలోని 2కేంద్రాలను పరిశీలించగా,ఫ్లైయిగ్ స్క్వాడ్స్ ఆఫీసర్స్ 35 కేంద్రాలను సందర్శించారని తెలిపారు.ప్రైవేటు విధ్యార్థి